ప్రజల ముంగిటే సంక్షేమం

- కమిషనర్ అరుణ

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రజల ముంగిటకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్షకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ అరుణ చెప్పారు. జగనన్న సురక్షకార్యక్రమం పై నగర పాలక సంస్థ పరిధిలోని 50 వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లు, వార్డు కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నగర మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాంగణేష్, వార్డు కార్పొరేటర్లు, కో ఆప్షన్ నెంబర్లు, ఇతర ప్రముఖులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ జూలై ఒకటి నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం కోసం నగరపాలక సంస్థ పరిధిలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతివార్డు సచివాలయం పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించి అవసరమైన మేర సమాచారం, రికార్డులు సేకరించాలన్నారు. సదరు గృహంలో ఏవైనా సమస్యలు ఉన్నాయా? విద్యార్థులకు, యువత, ఇతర పథకాల లబ్ధి కోసం సర్టిఫికెట్లు ఏమైనా అవసరం ఉందా? సంక్షేమ పథకాలు అన్నీ అందుతున్నాయా? అర్హులుగా ఉన్నా ఏదైనా పథకం నుంచి లబ్ధి కలగాల్సి ఉందా? అనే సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించాలన్నారు. ఈ సమాచారం ఆధారంగా ఆయా వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించే ప్రత్యేక క్యాంప్ కార్యక్రమంలో వారికి అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా చేసి ఇవ్వడం, సంక్షేమ పథకాలలో లబ్ధి కోసం 1902 ద్వారా గ్రీవెన్స్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా, చిత్తశుద్ధితో నిర్వహించాలని, ఇందుకోసం వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర సమాచార సేకరణ నిమిత్తం ప్రత్యేక ఆప్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వార్డు స్థాయిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కార్యదర్శులు, వాలంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వాలంటీర్లు.. సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారుల బృందం క్షేత్రస్థాయిలో అందుబాటులోకి వస్తున్నందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, సీఎంఎం గోపి, హౌసింగ్ ఏఈ శ్రీధర్, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ నెల 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని వివేకానంద కేంద్ర కన్యాకుమారి వారి తిరుపతి చాప్టలర్ ప్రముఖ హరికృష్ణ పాకనాటి, ఎన్ఎస్ఎస్ యూనివర్శిటి ఇంజనీర్స్ కాలేజ్ యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు అంతర్జాతీయ యోగా దినంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.కె.అబాకస్ విద్యాసంస్థల అధినేత తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ శారీరక, మానసిక, ఆత్మల శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులందరికి సూర్య నమస్కారాల ప్రాముఖ్యత గురించి విశదీకరించారు. మెరుగైన బలం, సమతుల్యత, శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా అనేక ప్రయోజనాలిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ఆందోళనను, నిరాశను తగ్గించేందుకు మెరుగైన నిద్రకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. అంతేకాకుండా కండరాల బలోపేతం చేయడానికి యోగా సహాయపడుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం ద్వారా తండ్రిలా కాపాడే ధైర్యం, తల్లికి ఉన్న క్షమా గుణం, శాశ్వత మిత్రుడిగా మారే మానసిక ప్రశాంతత వంటి మంచి గుణాలను అలవర్చుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ప్రముఖులు మారుతి మోహన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వరప్రసాద్, ఒలంపిక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి సురేంద్రరెడ్డి, అన్నమయ్య డాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామ్ బాబుతోపాటు ప్రసన్నకుమార్ రెడ్డి, జి.మధు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి మండల ఎంఈఓ2గా షేక్ నౌషాద్

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో ఇద్దరు ఎంఈఓ ల నియామకంలో భాగంగా జిల్లాలో జరిగినఎం ఈ ఓ 2 కౌన్సిలింగ్ లో షేక్ నౌషాద్ నియమి తులైనారు. ఇది వరకు అయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడి గుంట ప్రధానోపాధ్యాయులుగా పనిచేసారు. . ఈ సందర్భంగా ఎం ఈ ఓ 1 సాయిలీల మరియు ఎం ఆర్ సి సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు, సిఆర్‌పిలు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్, ఉపాధ్యాయులు . అందరు ఘనంగా స్వాగతించి ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా నూతన ఎం ఈ ఓ మాట్లాడుతూ మండలం లోని పాఠశాలల మరియు విద్యా అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సాయి లీల,, ఉపాధ్యాయ సంఘ సభ్యులు ప్రకాష్ ,రాజగోపాల్ రెడ్డి ,చైతన్య చారి ,శశి కుమార్ , శరవ ణన్,వినోద్ సిఆర్‌పిలు ,పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ,ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా 30న డిస్కం ముట్టడి

రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్షం నిర్ణయం

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం చడి చప్పుడు కాకుండా, శావ కింద నీరుల ప్రజలపై విద్యుత్ బారాలను మోప దాన్ని నిరసిస్తూ ఈనెల 30వ తేదీన సీఎండీ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. సిపిఐ ఆధ్వర్యంలో బైరాగపట్టణంలోని గంధం నేని శివయ్య భవన్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి అధ్యక్షతన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు జిల్లా కార్యదర్శి పి మురళిలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజానీకంపై విద్యుత్ బారాలు మోపడం బాధాకర మన్నారు. కేంద్రంలోని బిజెపికి వంత పాడుతూ రాష్ట్రంలో రైతు లకు మోటర్లకి మీటర్లు పెట్టాలని నిర్ణయించడం సోషనీయమ న్నారు. ఇచ్చాపురం నుంచి చిత్తూరు వరకు మోటార్లకు మీటర్లు పెట్టేందుకు అంగీకరించారని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో సైతం ఈ విధానాన్ని వ్యతిరేకిస్తుంటే, జగన్ ప్రభుత్వం వంత పాడడం విడ్డూరం ఉందన్నారు. పైగా రాబోయే రోజుల్లో స్మార్ట్ మీటర్లు పెట్టేం దుకు తీసుకోనున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని హితవు పలికారు. పోలవరం కుడికాలువ పూర్తి అయితే 900 మెగా ఓట్ల విద్యుత్తు ఉత్పత్తి వస్తుందన్నారు. కానీ కేంద్రం దాన్ని పూర్తి చేయకుండా ధర్మల్ ద్వారా అధిక వ్యయంతో విద్యుత్తు కొనుగోలు చేస్తుందని, దీని ద్వారా ఆదానికి మేలు చేకూరుస్తుందని తెలిపారు. యూనిట్‌కి ఏడు రూపాయలు అదనంగా ప్రజల వద్ద నుంచి పిండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలపై విద్యుత్ ద్వారాన్ని మోపుతున్నారని విమర్శించారు. రాబోవు రోజుల ప్రజలు తగిన పొరపాటు చెప్తారని హెచ్చరిం చారు .కాంగ్రెస్ నాయకులు కార్యదర్శి మాంగాటి గోపాల్ రెడ్డి సిపి ఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు, అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడుతున్న తరు ణంలో ప్రజలకు ఎలా మేలు చేవడుతుందన్నారు. ముఖ్య మంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు చేసిన తప్పుల వల్లే నేడు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో తాను ఏపీఇఆర్సీ సభ్యుడిగా ఉన్నప్పుడు మోటార్లకు మీటర్లు వ్యతిరేకిచ్చినందుకు చైర్మన్ నాగార్జున రెడ్డి తనపై ఆగ్రహించారని గుర్తు చేశారు. ఇలాంటి వారి వల్ల ప్రజలకు ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. ప్రజలు కడుతున్న విద్యుత్ బిల్లులకు ట్రూ అప్ చార్జీలు అదనంగా వేశారని, ఇది చాల దన్నట్టు 2014 నుంచి 19 వరకు వాడిన విద్యుత్తుపై అరి యర్స్ పేరుతో అదనపు ఫీజును ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని విమర్శించారు. సోప కింద నీరుల విద్యుత్ ఛార్జీలను మోపుతున్న ప్రభుత్వం, ప్రజలకు మేలు చేస్తుంది అనుకోవడం పొరపాటేనన్నారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య టిడిపి నాయకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే ప్రజాభిప్రాయాలను సేకరించి, వారి ఆవేదనలు అర్థం చేసుకొని చార్జీలు పెంచాల వద్ద నిర్ణయించేవారన్నారు. నేడు ఆన్లైన్లో పేరుతో అభిప్రాయాలు తీసుకుంటామంటూ, వినియోగదారులకే తెలియకుండా బారాలు మోపుతున్నారని గుర్తు చేశారు.

భవిష్యత్తులో చేపట్టబోయే విద్యుత్ ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలి పారు.సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథం టిడిపి ఆర్ సి ముని కృష్ణ టిడిపి నగర అధ్యక్షుడు చిన్నబాబు మాట్లాడుతూ జగన్ అధి. కారంలోకి వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుర్తుచేశారు. కరెంటు వాడకని డబ్బులు కట్టాల్సిన పరిస్థితులు దాపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉద్యమానికి టిడిపి మద్దతు తెలియజేస్తుం దన్నా రు. అనంతరం ఆకీలాపక్ష నాయకులు ఏకగ్రీవంగా ఈనెల 30వ తేదీన ఎస్పీడీసీఎల్ సిఎండి కార్యాలయాన్ని ముట్టడించేందుకు నిర్ణయించారు. ఈ ఆందోళనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ సిపిఎం నాయకులు ఆర్ లక్ష్మి,మాధవ్,సుబ్రహ్మణ్యం,ఏఐటీయూసీనాయకులురవికే.వై.రాజా, శివ,సిహెచ్ శివ,రామచంద్రయ్య ప్రజా సంఘాల నాయకులు, కార్మిక, విద్యార్థి, మహిళ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జూన్ 29 నుండి జూలై 7వ తేదీ వరకు తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి : అన్నమయ్య జిల్లా తాళ్లపాకలో గల శ్రీ చెన్నకేశవస్వామి వారి వార్షిక బ్రహ్మో త్సవాలు జూన్ 29 నుండి జూలై 7వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు జూన్ 28వ తేదీ అంకురార్పణ నిర్వహిస్తారు.జూన్ 29న ఉదయం 9 నుండి 10 గంటల వరకు ధ్వజారో హణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రాత్రి శేషవాహన సేవ నిర్వహిస్తారు. జూన్ 30, జూలై 1, 2, 3వ తేదీల్లో ఉదయం పల్లకీ సేవ నిర్వహిస్తారు.జూన్ 30న రాత్రి హంస వాహనం, జూలై 1న రాత్రి సింహ వాహనం, జూలై 2న రాత్రి హనుమంత వాహనం, జూలై 3న రాత్రి గరుడవాహనంపై స్వామివారు భక్తులకు కనువిందు చేస్తారు.జూలై 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవం జరుగనుంది. గృహస్తులు(ఇద్దరు) రూ.300/- చెల్లించి ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీ యం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం, అన్నప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఆ తరువాత రాత్రి 8.30 గంటలకు గజ వాహనంపై స్వామివారు విహరిస్తారు.జూలై 5న సాయంత్రం 6 గంటలకు రథోత్స వం, జూలై 6న రాత్రి అశ్వవాహనం, జూలై 7న ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు చక్రస్నా నం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 6 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియ నున్నాయి. జూలై 8న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 9 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహన సేవలు నిర్వహిస్తారు.

ఏఐవైఎఫ్ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 27 తేదీ నుండి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలో జరగబోయే ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టి ఎల్ వెంకటేష్ పిలుపునిచ్చారు.స్థానిక పీలేరు లోని వారి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాదాపు వెయ్యి మంది ప్రతినిధులతో గుంటూరులో నాలుగు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయని అందులో సైద్ధాంతిక, వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని వాటితోపాటు దేశంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చలు జరుగు తాయని సాంస్కృతిక కార్యక్రమాలకు సినీ కళాకారుడైన వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నారాయణ మూర్తి, బాబ్జీ ,మాదాల రవి ,సుద్దాల అశోక్ తేజ, లాంటి కళాకారులు హాజరవుతారని కావున అధిక సంఖ్యలో యువతీ, యువకులు హాజరై ఈ రాష్ట్రస్థాయి యువజన, విద్య ,వైజ్ఞానిక, సాంస్కృతిక , శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, రామకృష్ణ, ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పర్శ లేని మచ్చలు కుష్ఠు కావచ్చు : డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: కుష్ఠు వ్యాధి యొక్క చిహ్నములు, లక్షణాల, కోసం స్వీయ పరీక్షలు నిర్వహించకునే అవగాహన ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు .మంగళవారం పి.హెచ్.సి.తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్, రమేష్ రెడ్డి అధ్యక్షతన ఎల్.సి.డి.సి(గృహ సర్వేలో కుష్ఠు వ్యాధులను కనుగొనే) ఒకరోజు శిక్షణా కార్యక్రమం, నిర్వహించారు.అందురు ఏ.ఎన్.ఎం.లు, సి.హెచ్.ఓ/ఎం.ఎల్.హెచ్.పి లు, ఆశ కార్యకర్తలు లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలుపుల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ వివరిస్తూ, చర్మంపై స్పర్శ లేని రాగి/ ఎరుపు రంగు మచ్చలు, నొప్పితో కూడిన నరములు, కండరాలలో బలహీనత, తిమ్మిర్లు, చర్మంపై బుడిపేలు రూపంలో ఉన్న మచ్చలు , కుష్టి వ్యాధిగా అనుమానించి,దగ్గర్లోని పీ. హెచ్.సి.కి వ్యాధి నిర్ధారణ నిమిత్తం పంపాలని,వ్యాధి తొలి దశలోనే కుష్ఠుగా నిర్ధారించినచో, బలమైన ఉచిత (యం .డి.టి)మందులు ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని,ఈ కార్యక్రమము 26వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహించడం జరుగునని సర్వే కార్యక్రమం జయప్రదం చేయాలని డాక్టర్ చంద్ర శేఖర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటరు కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ,ఏఎన్ఎంలు,సిహెచ్ఓ/యం.యల్.హెచ్.ఓ.లు,ఆశా కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ తారక్ నాథ్ 19వ వర్ధంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు కామ్రేడ్ తారక్ నాథ్ 19వ వర్ధంతి సందర్భంగా భారతీయ స్టేట్ బ్యాంక్ శ్రీకాళహస్తి బ్రాంచ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులు కామ్రేడ్ వై తారకనాథ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ సర్కిల్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ, ఎన్‌సిబిఇ జనరల్ సెక్రెటరీ హోదాలో యూనియన్ కు, సభ్యులకు ఎనలేని సేవలు అందించిన మహా గొప్ప నాయకుడు తారకనాథ్ అని శ్రీ కాళహస్తి బ్రాంచ్ యూనియన్ సెక్రటరీ మునయ్య కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జయరామ్ రావు వీధిలోని భారతీయస్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ లో కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా యూనియన్ సెక్రటరీ మునయ్య ఆధ్వర్యంలో కామ్రేడ్ తారకనాథ్ చిత్రపటానికి వివిధ పుష్పాలతో అలంకరణ చేసి బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం బ్యాంకు ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ మేనేజర్ స్వప్నప్రియ, ఆర్ఎసిసి చీఫ్ మేనేజర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి స్టేట్ బ్యాంక్ యూనియన్ సెక్రటరీ మునయ్య మాట్లాడుతూ కీ.శే. కామ్రేడ్ తారకనాథ్ యూనియన్ సభ్యులకు ఎనలేని సేవలు అందించిన మహా గొప్ప నాయకుడని, జూన్ 2004లో యూనియన్ సభ్యులను ఉద్దేశిస్తూ తిరుపతి ప్రాంతీయ కార్యాల యం ముందు మాట్లాడుతూ హఠాన్మరణం చెందారన్నారు. ఆ రోజు నుండి రాష్ట్రంలోని ప్రతి స్టేట్ బ్యాంక్ శాఖ యందు కామ్రేడ్ తార్కనాథ్ పేరు మీద సేవా కార్యక్రమాలు జరుపుతున్నామని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి శాఖ నందు తారకనాథ్ వారి 19వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్ర మం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు సురేష్, ప్రియా, భార్గవి, పూజ, రామరాజు, శివకుమార్, బాలకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, లావణ్య, గోపీనాథ్ ,సాయి, పద్మావతి, రఫీ, ఫిరోజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని పత్తికొ ండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే వెంకిటేగౌడ ప్రారంభించారుఅనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ద్వారా లక్షల్లో నగదు అందుతుందన్నారు. తిరిగి జగనన్న ప్రభుత్వం రావడానికి మీరు సహకారం అందించాలని కోరారు. అనంతరం పత్తికొండ గ్రామానికి చెందిన యువకులు వైస్సార్ పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమం లో జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసులు నాయకులు మోహన్ రెడ్డి, ఎంపీపీ, జడ్ పీ టీ సీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోళ్ల మడుగు వద్ద 8ఎర్రచందనం దుంగలు స్వాధీనం

: ఒకరి అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి : రాజంపేట రేంజ్ ఎస్ఆర్ పాళ్యం సెక్షన్‌లోని అటవీ ప్రాంతంలో 8ఎర్రచందనం దుం గలతో ఒక స్మగ్లర్‌ను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు డీఎస్పీలు మురళీ ధర్, చెంచుబాబు అధ్వర్యంలో ఆర్ఐ (రిజర్వుడు)కే. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు టీమ్ సానిపాయ జంక్షన్ నుంచి సోమవారం కూంబింగ్ చేపట్టారు. రాజంపేట రేంజ్ ఎస్ఆర్ పాళ్యం సెక్షన్ లోని రోళ్ల మడుగు వద్ద కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపిం చారు. దీంతో వారిని అడ్డగించే ప్రయత్నం చేయగా, వారు దుంగలు పడేసి పారిపోయారు. అయితే ఒక వ్యక్తిని పట్టుకో గలిగారు. అతను తమిళనాడు ధర్మపురి జిల్లా సిత్తేరి పంచాయితీకి చెందిన శివకుమార్ చిన్నరామన్ (45)ను పట్టుకు న్నారు. అక్కడ లభిం చిన 261కిలోల బరువు కల 8ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని విచారిస్తున్నారు. తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసిన సీఐ బాలకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

ఉర్దూ భాష మాధుర్యాన్ని ఆస్వాదించాలి

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ కు సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: భారతదేశంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఉర్దూ భాష మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఎస్. అబ్దుల్ కలీమ్ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కలీమ్ మాట్లాడుతూ తెలుగు భాష వలె ఉర్దూ కూడా ఎంతో మధురమైనదని, భాషలకు కులాలు, మతాలు ఉండవని అన్నారు. భాష ఏదైనా దానిని ప్రేమించాలని , అప్పుడే భాష పై పట్టు ఏర్పడుతుందన్నారు. భాష పై పట్టు కలిగి ఉన్నప్పుడు అందులోని మాధుర్యాన్ని, తియ్యదనాన్ని ఆస్వాదించేందుకు వీలు కలుగుతుందన్నారు. భాష పై పట్టు కలిగి ఉన్నప్పుడే సామాజిక అంశాలపై అవగాహన ఏర్పడుతుందని , లోకజ్ఞానాన్ని పెంచుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ మాతృభాష పట్ల ప్రేమను కనబర చాలని, మాతృభాషను ప్రేమించినప్పుడు ఇతర భాషల అవగాహన సులభతరం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, ఇందులో భాగంగానే ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేస్తున్నట్లు తెలిపారు . ఉర్దూ అకాడమీ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఖాద్రి, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి , ఉపాధ్యాయులు అయ్యాజ్, రోషన్ జమీర్ , అలీ ఖాన్ ,శంకరప్ప , నవాజియా బేగం , కరీముల్లా, మెహతాజ్ , గుల్జార్ విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రత్యేక చొరవ చూపండి

నేరగాళ్ల ఉచ్చులో ప్రజలు పడకుండా వారికి విస్తృతంగా అవగాహన కల్పించాలి

జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి . అదనపు ఎస్పీలు పరిపాలన వెంకటరావు శాంతిభద్రత కులశేఖర్, నేర విభాగం విమల కుమారి తిరుమల ముని రామయ్య వారితో తిరుపతి, తిరుమల సబ్ డివిజన్ల డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో మంగళవారం నాడు తిరుపతి పోలీస్ అతిథి గృహం సమావేశ మందిరం నందు నెలవారి నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పిక్ పాకెట్, మొబైల్ దొంగతనాలకు పాల్పడే నేరస్తులపై చిన్న/పెద్ద, ఆడ/మగ అనే భేదం లేకుండా అందరిపై కఠినంగా వ్యవహరించి చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలను తీసుకున్నప్పుడే, తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో భక్తుల ధన మాన ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని కలిగించిన వాళ్లమవుతామన్నారు.తిరుమల పుణ్యక్షేత్రం నందు భక్తుల ముసుగులో కొంతమంది నేరస్తులు తలదాచుకుంటున్నారనే సమాచారం మేరకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి భక్తుల ముసుగులో తలదాచుకుంటున్న నేరస్తులను అదుపులోకి తీసుకొని విచారించడం వలన నేర నివారణ చేయడంతోపాటు, శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు తిరుపతి పోలీసుల పై అపారమైన నమ్మకం మరియు మర్యాద పెరిగి, తిరుపతి జిల్లా పోలీసుల ఖ్యాతి దశదిశలా వ్యాపిస్తుందన్నారు.తిరుపతిలోని బాలాజీ లింక్ బస్టాండ్, రుయా ఆసుపత్రి, గోవిందరాజు స్వామి సత్రాలు, సెంట్రల్ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ వంటి భక్తుల రద్దీ ప్రదేశాలలో నేరస్తులు బిచ్చగాళ్ళ వేషంలో ఉంటూ నగరంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రాథమిక సమాచారం.ఈ ప్రాంతాల్లో అక్రమంగా నివాసముంటున్న వారు తక్షణం తిరుపతి నగరాన్ని వదిలి వెళ్లిపోవాలని హెచ్చరించారు. తిరుమలలో వృద్ధులను, మహిళలను కొంతమంది కావాలనే వదిలి పెట్టి వెళ్ళిపోతున్నారు. ఈ సంఘటనలు చాలా బాధాకరం... ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటీ, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు మరియు ఇతర కేసులను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, కేసులను చేదించడానికి వాటి పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు తెలుపుతూ దిశా నిర్దేశాలు చేశారు.తమ పరిధిలో నివాసమున్న రౌడి షీటర్లను, అనుమా నితులను, రాజకీయ/సామాజిక ట్రబుల్ మాంగర్స్, అసాంఘిక శక్తుల యొక్క కదలికలపై నిరంతర నిఘా ఉంచి తరచుగా కౌన్సిలింగ్ ఇస్తూ, శాంతి భద్రతల పరిరక్షిస్తూ, నేర నియంత్రణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవస్థను బలోపేతం చేసి మీ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో మరియు నాన్ బెయిలబుల్ వారంట్స్ ను జారీ చేయడంలో చిత్త శుద్ధితో పనిచేయాలని, అక్రమ రవాణాపై ప్రతేక బృందాలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, తద్వారా ముం దస్తు సమచారం సేకరించి అక్రమ రవాణా కట్టడికి చర్యలు తీసుకోవాలన్నారు.నగరంలో రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాతుల మీద రోడ్లమీద వ్యాపార దుకాణాలు కబ్జా చేసి రోడ్లను ఇరుకుగా తయారుచేసిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుని నగరంలో ట్రాఫిక్ సమస్యను వీలైనంత మేరకు తగ్గించాలని ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ పోలీసులను ఆదేశించారు. నగరంలో రోజుకు ఒక కూడలి వద్ద స్పెషల్ పార్టీ సిబ్బంది సహకారంతో ఆకస్మిక వాహన తనిఖీలను నిర్వహించి త్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, స్నేక్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి కేసుల నమోదును చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని అధికారులను ఆదేశించారు.తిరుమల ఘాట్ రోడ్ గురించి సరైన అవగాహన, ఘాట్ ఫిట్నెస్ లేనటువంటి ఇతర రాష్ట్రాలకు చెందిన తుఫాన్, టెంపో ట్రావెలర్ వంటి వాహనాలను తిరుమలకు అనుమతించడం వలన ఘాట్ రోడ్ నందు ఇటీవల కాలంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ఇటువంటి వాహనాలను తిరుమలకు అనుమతించకుండా సప్తగిరి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకు వెళ్లి తిరుమల ఘాట్ రోడ్ నందు రోడ్డు ప్రమాదాలను నివారించాలని అధికారులకు ఆదేశించారు.గంజాయి మత్తులో ఉన్న వ్యక్తులు తమని తాము మర్చిపోయి, విచక్షణారహితంగా ప్రవర్తిస్తూ నేరాలకు పాల్పడే అవకాశం ఉంది. కావున గంజాయి వినియోగం పై ప్రజలలో విస్తృతమైన అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, గంజాయి వ్యవహారానికి సంబంధించిన వ్యక్తులపై కఠినమైన క్రిమినల్ కేసులను నమోదు చేస్తూ మెరుపు దాడులను, ఆకస్మికతనిఖీలను నిర్వహిస్తూ, గంజాయి అక్రమ రవాణా, సరఫరా, వినియోగం జరగకుండా నియంత్రణ చర్యలు తీసుకోవడం వల్ల యువత యొక్క విలువైన జీవితాలను సన్మార్గంలో ప్రయాణించే విధంగా చేయడమే కాక తదుపరి నేరం చేయాలనే ఉద్దేశాన్ని ఆదిలోనే తుంచి వేయడం ద్వారా ప్రజలకు మంచి జీవితాన్ని ఇచ్చిన వారు అవుతామని వివరించారు.విజిబుల్ పోలీసింగ్ ప్రక్రియను సమర్థవంతంగా జన సమూహాలు ఉన్న ప్రాంతాలలో అమలు చేసి పిక్ పాకెట్, మొబైల్ దొంగతనాలకు పాల్పడే వారిపై దయ దాక్షిన్యాలను ప్రదర్శిం చకుండా చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలి. సాంప్రదాయ పోలీసింగ్ లో భాగమైన వేగు వ్యవస్థను బలోపేతం చేసి ఓపెన్ బూజింగ్, కేసులకు సంబంధించిన వారిపై దృష్టి పెట్టి, నగరంలో గంజాయి ఆనవాళ్లు, అవశేషాలు కానీ లేకుండా సమూలంగా తుడిచి పెట్టాలన్నారు. శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ మీద యువతీ యువకులు సెల్ఫీలు తీసుకోవడం... వారి ద్విచక్ర వాహనాలను రోడ్డు పై అడ్డంగా పార్కింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ వారు సమిష్టిగా కార్యాచరణ మేరకు నోటీస్ బోర్డులను ఏర్పాటు చేయాలి. అతిక్రమించిన వారిపై అపరాధ రుసుములను వేయడం వలన శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ మీద ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేసి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించే అవకాశం ఉన్నదన్నారు.ఫిర్యాదుదారుల పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా, హుందాగా మాట్లాడి, వారి సమస్యను విని ఫిర్యాదును స్వీకరించాలి. ఫిర్యాదుదారులతో పొగరుగా, దురుసుగా ప్రవర్తించరాదు. మీకు కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని, మీ పద్ధతిని మార్చుకోకపోతే మీపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. హెచ్చరించారు.తిరుపతి నగరంలో శాంతి భద్రతలను కాపాడుతూ, నేర నియంత్రణ, నివారణ చేస్తూ ప్రజలు జీవించటానికి ప్రశాంతమైన వాతావరణాన్ని ఇవ్వడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. అభినందించారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా



జూలై మొదటి వారంలో చిత్తూరుకు సీఎం రాక

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చే నెల మొదటి వారంలో చిత్తూరుకు రానున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ష న్మోహన్ మంగళవారం గుడిపాల మండలం చీలాపల్లి వద్ద హెలి ప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. చిత్తూరు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముందుగా చీలపల్లి వద్ద సిఎంసి ఆసుపత్రి భవనానికి భూమి పూజ అనంతరం చిత్తూరులో రోడ్ షో ఆ తర్వాత చిత్తూరు సహకార డేయిరీ ఆవరణలో అమూల్ డేయిరీకి శంకుస్థాపన, తదుపరి పివికేఎన్ కాలేజీ మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొన్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి పర్యటన తేదీ తదితర సమగ్ర సమాచారం అధికారికంగా తెలియాల్సి ఉంది.

మరో విద్యుత్ ఉద్యమం తప్పదు

- సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు

విశాలాంధ్ర- చిత్తూరు: విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా మరో విద్యుత్ పోరా టానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగ రాజు,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజన్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరు గాంధీ రోడ్డులోని విద్యుత్తు ఈఈ కార్యాలయం వద్ద విద్యుత్ బిల్లులతో కరెంట్ షాక్ కరపత్రాలు వినియోగదారులకు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్క డా లేనివిధంగా సర్దుబాటు చార్జీల భారం ప్రజ లపై రాష్ట్ర ప్రభుత్వ మోపడం దారుణం అన్నారు. అప్పుల కోసం వైసీపీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్ సంస్కరణలకు దాసోహం అవడం శోషనియ మనా న్రు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై మాట్లాడుతున్న బిజెపి నేతలు ,స్మార్ట్ మీటర్ల పై ఆధాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేసేం దుకు కృషి చేయాలి అన్నారు .ప్రపంచంలో సోలార్ విద్యుత్ రేట్లు యూనిట్ కి రూపాయి 50 పైసలు పడిపోయిందని కానీ ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ చార్జీలు పెంచడం తగదన్నారు. విద్యుత్ భారాల పై సిపిఎం, సిపిఐ ఇంటి ంటికీ తిరిగి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అని విమర్శించిన సీఎం జగన్మోహన్ రెడ్డి బాదుడులో అం దరిని మించిపోయారని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలతో కార్పొరేట్ కంపె నీలు బాగుపడ్డాయని విద్యుత్తు రంగం నాశనం అయిందని ఫలితంగా ప్రజ లపై తీవ్రమైన భారం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గేంతవరకు మరో విద్యుత్ పోరాటం చేస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కే సురేంద్రన్ బాలసుబ్రమణ్యం సిపిఐ నాయకులు దాసరి చంద్ర, విజయ గౌరీ ,రమాదేవి, మనీ, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు..

5సంవత్సరాలు పూర్తయిన పిల్లలు పాఠశాలల్లో చేరాలి

విశాలాంధ్ర - పలమనేరు : ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలు ప్రభుత్వ బడుల్లో చేరాలని ప్రధానోపాధ్యాయులు ఏ.మునఫ్ కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపీపీ ఉర్దూ పాఠశాల కాకతోపులో సందర్శించిన బడిఈడు పిల్లలకు పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అమలుచేస్తున్న జగనన్న విద్యా కానుక అమ్మఒడి మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని పిల్లల తల్లితండ్రులకు తెలియజేశారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్య హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : విద్యా హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కరుణకుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు, సహాయ లేబర్ కమిషనర్ ఓంకారరావులతో కలిసి చిత్తూరు లోని పిసిఆర్ హైస్కూల్ నందు విద్యా హక్కుచట్టం 2009 సంబంధించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా బాల బాలికలను సమానంగా ఉన్న ప్రదేశం మే పాఠశాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండి మనకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలతో పాటుగా విద్య హక్కు 2009 గురించి బాల బాలికలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బాలబాలికలందరూ నిర్బంధ విద్యను అభ్యసిం చాలని రాజ్యాంగం విద్యా హక్కు చట్టం 2009 ద్వారా కల్పించిందన్నారు. ఈ రోజుల్లో ప్రభు త్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్యకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపా యాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, పిల్లలు దీని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందురు బడిలో ఉండాలని, ఎక్కడైనా బడి నుండి డ్రాప్ ఔట్ అయిన పిల్లలు ఉంటే వారి సమాచారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాల న్నారు. పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని పిల్లలందరూ దీన్ని సద్వి నియోగం చేసుకొని బాగా చదువుకొని అభివృద్ధి చందాలన్నారు. మీరు చదువుకున్న పాఠశాలకు మీ తల్లిదండ్రులకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థు లకు సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ మాట్లాడుతూ 18 సంవత్స రాలు లోపు పిల్లలను పనిలో పెట్టు కొంటె ఆ వ్యవస్థ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీ తోటి బాల బాలికలు ఎక్కడైనా పని చేస్తుంటే వారికి సంబంది ంచిన పూర్తి సమాచారాన్ని జిల్లా కార్మిక శాఖ అధికారులకు తెలియజేయాలని, లేదా 1902 కు కాల్ చేసి సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ముఖ్యంగా బాలబాలికలు చదువుకునే రోజుల్లోనే రాజ్యాంగం కల్పించిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారికి జీవితం లో ఏదైరే సమస్యలను పరిష్కరించుకోగలరని విద్యార్థుల కు సూచించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పూర్ణిమ, కోమల,స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుండి నిర్మల, శివ, కార్మిక శాఖ నుండి జిల్లా కార్మిక శాఖ అధికారి జగదీష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్‌గా మురళీధర్ సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ గా మురళీధర్ అందించిన సేవలు ప్రశంసనీయమని పాల ఏకిరి సంఘ నాయకులు నరసప్ప నాయని వారు అన్నారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ గా మురళీధర్ పదవీకాలం ముగియడంతో మంగళవారం పులి చెర్ల మండలం పాళెంలోని ఆయన స్వగృహంలో రాయలసీమ జిల్లాల సంఘ నాయకులు సన్ని హితులు ఘనంగా సన్మానించారు .కార్పొరేషన్ చైర్మన్ గా మురళీధర్ పాల ఏకీర్లకు రాష్ట్రవ్యా ప్తంగా మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, కడప ,అనంత పురం, కర్నూలు జిల్లాల పాల ఏకిరి సంఘ నాయకులుమోహన్ నాయునివారు, పెద్దరెడ్డప్ప నాయనివారు, మధు నాయనివారు లక్ష్మీపతి నాయని వారు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలంతా సీఎం జగన్ వెంటే

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్రప్రజలంతా సీఎం జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని మండల వైసీపీ కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరి గిందని పేర్కొ న్నారు. పేద ప్రజల కోసం రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగిం దని అదేవిధంగా ఇంటి నిర్మాణాలు జోరుగా జరుగుతుందని అన్నారు. జీడి నెల్లు నియోజక వర్గంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవ తో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు తారు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, నాడు నేడు కింద పాఠశాల భవనాలు ఆలతూరు గ్రామంలో వరద వెంకటస్వామిని టీటీడీలో విలియం చేయడం, అదేవిధంగా కార్వేటి నగరంలో 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి లబ్ధిదారునికి ఏడాదికి లక్ష నుండి మూడు లక్షల వరకు లబ్ధి పొందుతున్నా రని అన్నారు. రానున్న 20 24 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సీఎం కావడం తథ్యమని జోస్యం చెప్పారు.

జగనన్న సురక్ష ద్వారా సర్టిఫికెట్లు పొందటం సులభతరం

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు వివిధ అవసరాల నిమిత్తం వారికి కావాల్సిన ధృవీకరణ పత్రాలు పొందేందుకు జగనన్న సురక్ష పథకం పేరిట గ్రామ, సచివాలయ సిబ్బంది ద్వారా మరింత సులభతరం చేశారు. ఇకపై కు ధృవీకరణ పత్రాలు , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు, వివాహ ధృవీకరణ పత్రాలు, కుటుంబ సభ్యుడి ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు లాంటి పత్రాలను కావాల్సిన వారికి ఇక పై ప్రతి వాలంటీరు ప్రతి ఇంటికి వెళ్లి ప్రత్యేక యాప్ ల ద్వారా ఫారం నమోదు చేసుకొని అవసరం ఉన్నవారికి సంబంధిత దరఖాస్తులను స్వీకరించి సర్టిఫికెట్లు అందజేయనున్నారు. ప్రత్యేక యాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే సమయంలో లబ్ధిదారులకు టోకెన్ అందజేసి మరీ సమస్యలు పరిష్కరించనున్నారు. ఈ విషయమై మంగళవారం స్థానిక మండల కార్యాలయం వద్ద గ్రామ సచివాలయం కన్వీనర్లు. గృహ సారథులకు ఎంపీపీ కె. యువరాజ్ శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ యువరాజ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సౌకర్యార్థం గ్రామాల్లోని సచివాలయాల వద్దకు మండల స్థాయి అధికారులు ఒక టీం లాగా ఏర్పడి ఒక రోజు అక్కడే ఉండి అక్కడికక్కడే పథకాల సమస్య పరిష్కారం మరియు సర్టిఫికెట్ జారీ చేయాయం జరుగుతుందున్నారు.వాలంటీర్లు వారి క్లస్టర్ లోని ప్రతి గడపకు వెళ్లి ఈ పథకం యొక్క ఆవశ్యకతను ప్రజలకు ముందుగా తెలియజేయాలన్నారు. అదేవిధంగా జగనన్న సురక్ష క్యాంప్ జరిగే రోజు వాలంటీర్లు అందరూ అందుబాటులో ఉండి సర్టిఫికెట్లు మంజూరు కొరకు లబ్ధిదారులకు సహాయం చెయ్యాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏ. కె. . తమిమ్ ఖాన్ ,సింగల్ విండో చేర్మన్ శ్రీరాములు రెడ్డి, ఎంపీడీఓ మహేష్ తహసీల్దార్ చిట్టిబాబు ,ఏపిఓ అశోక్ రెడ్డి గారు, ఆర్. ఐ. మోహన్ రెడ్డి గారు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాలైన పుష్పాలతో అలంక రించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి సమ ర్పించారు. అమ్మవారిని దర్శించుకుని పలువురు భక్తులు మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్య క్షులు కే .ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథమొదలి,కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని స్కంద పుష్కరిణి సమీపము వద్ద కుమారగిరి కొండపై వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో మంగళవారం ఉద యం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కు బళ్ళు తెచ్చుకున్నారు . ఆలయం చుట్టూ ఫ్లోరింగ్ వేయ డంతో భక్తులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం భక్తు లకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు కుమార్‌ఆచారి, కుప్పారెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి యువసేన ఆధ్వర్యంలోసంబరాలు

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద మంగళవారం ఉదయం విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం పలమనేరు చిరంజీవి యువసేన అధ్యక్షుడు అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి యువసేన అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ... మెగాస్టార్ చిరం జీవి కుమారుడు రామ్‌చరణ్‌కు పాప పుట్టినం దువలన పల మనేరులో ఆయన అభిమానులు కేక్ కట్ చేసి సంబ రాలు చేసుకున్నారు. ఇందులో డిసిసి మాజీ అధ్యక్షులు సుధాకర్, బలిజ సంఘం అధ్యక్షులు పిజెసిబాబు, మెగా స్టార్ చిరంజీవి యువసేన అధ్యక్షులు అరుణ్ కుమార్, డాక్టర్ జనార్దన్, కోటి,లక్ష్మీపతి,వెంకటేశ్వర్లు, శ్యామ్, రమేష్, భాస్కర్, సుబ్ర హ్మణ్యం, హరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కొల్లురవీంద్ర జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు టిడిపి కేంద్ర పార్టీ ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను మంగళవారం రోజున పట్టణ మరియు మండల టిడిపి నాయ కులు ఘనంగా నిర్వహించడం జరిగింది ముందస్తుగా భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు పంచి పెట్టడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్య దర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ పదవి ఉన్నా లేకపోయినా పార్టీ విధేయుడుగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నేనున్నానంటూ భరోసా కల్పించే నేత బీసీలకు ఎస్సీ ఎస్టీ తరహా చట్టబద్ధత ఏర్పాటు చేయడంలో పార్టీ లో ముఖ్య భూమిక పోషించి నేటి యువతరానికి ఆదర్శ ప్రాయుడు మాజీ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయన రానున్న రోజుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అదే రీతిలో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసా వాచా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ నాయకులు మాధవరెడ్డి సమీపతి యాదవ్ రమణ ప్రసాద్ రామయ్య కిరణ్ రాజు బొట్టు శీను వరదరాజులు ఐటిడిపి కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారంపూడి చంద్రశేఖర్ నోరు అదుపులో పెట్టుకో

విశాలాంధ్ర - పుంగనూరు: జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న రాయల్ మంగళవారం రోజున పట్టణంలోని తన నివాసం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా కాకినాడలో నిర్వహించిన బహిరంగ సభలో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ పై స్థానిక ప్రజలు తెలియజేసిన మేరకు పలు ఆరోపణలు చేయడం జరిగిందన్నారు దీనిపై స్పందించిన శాసనసభ్యుల ద్వారం పూడి చంద్రశేఖర్ మా అధినేతపై అనేక అసత్య ఆరోపణలు చేయడం జరిగిందన్నారు 2004 ముందు ఇల్లు లేని ద్వారంపూడి చంద్రశేఖర్ వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని డిమాండ్ చేస్తున్నామన్నారు అక్రమ సంపాదనతో నియోజవర్గ పరిధిలో ప్రజా వనరులను దోచుకోవడం వల్లనే 15 వేల కోట్లు సొమ్ము చేసుకోవడం జరిగిం దన్నారు దీనిపైన మా నాయకుడు మాట్లాడింది అంతా నిజమేనని తెలియజేస్తున్నామ న్నారు టిడిపి ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నాడని అదే విధంగా ప్యాకేజీ స్టార్ అని మా నాయకుడిపై ఆరోపణలు చేయడం తగునా అంటూ పేర్కొన్నారు ఏ వైసీపీ నాయకుడైన మా నాయకుడు ప్యాకేజీ తీసుకున్నట్లు నిరూపించగలరా అంటూ సవాల్ విస్తడం జరిగింది వైసిపి పార్టీ పని అయిపోయిందని ప్రజల్లో పూర్తిగా బ్రష్టు పట్టడం జరిగిందని ఉనికి కోసం మా నాయకుడు పై విమర్శలు చేస్తున్నారు తప్ప ఎలాంటి సాక్షాలు లేవు అన్నారు అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ జనసేన సైన్యం ఊరుకోదని హెచ్చరించారు ద్వారంపూడి చంద్రశేఖర్ ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని లేకపోతే జనసైనికులు బడిత పూజ చేస్తార న్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నరేష్ రాయల్ జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి చైతన్య రాయల్ ఐటి కోఆర్డినేటర్ బబ్బులు పట్టణ జనసేన సీనియర్ నాయకులు శ్రీనివాసులు మణికంత బాలు పాములా హరి సుబ్బు చంద్ర జనసేన నాయకులు పాల్గొన్నారు.

మోటర్లు స్టాటర్లు చోరీచేసిన గుర్తు తెలియని దుండగులు

విశాలాంధ్ర - పుంగనూరు : మండలంలోని చంద్రమా కులపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న గానుగుల గడ్డ గ్రామ సమీపాన జగదీష్ అనే రైతు దానిమ్మ తోటలో సోమవారం రోజు రాత్రి గుర్తు తెలియని దుండ గులు చోరీకి పాల్పడినట్లు మంగళవారం రోజున పోలీ సులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు జగదీష్ మాట్లాడుతూ తన తోటలో ఉన్న రూము తలు పులు బద్దలు కొట్టి రూములో ఉన్న10 హెచ్ పి7 హెచ్ పి రెండు మోటర్లు రెండు స్టార్టర్లు అలాగే రెండు పొట్టేళ్లు ఒక గొర్రెను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలియజేశారు సుమారు వీటి విలువ 3 లక్షల పై ఉంటుందని తెలిపారు పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన వారిని గుర్తించి తమకు న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది.

బిజెపి అభివృద్ధి పాలనపై కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు నియోజక వర్గంలోని చిత్తూరు జిల్లా బిజెపి అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు పలమనేరు మున్సి పాలిటీ నందు 1,2 వార్డులలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి యొక్క 9 సంవత్సరాల దేశ పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలను భారతీయ ప్రజలకు ప్రతి ఇంటికి చేరాలని దృఢ సంకల్పంతో గడపగడపకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ9 సంవ త్సరాల కాలంలో భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి కార్యక్రమాలను విషయాలను కరపత్రాల ద్వారా చేర్చడానికి జిల్లా అధ్యక్షులు తాతయ్య నాయుడు కార్యకర్తలు కరపత్రాలను ఇంటింటికి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోలాటం రవి భరత్ కుమార్,ఝాన్సీ, శరవణ, ప్రభాకర్, ఆంజనేయులు, నక్క రామచంద్రయ్య, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

ఎక్సైజ్ కేసులో పట్టుబడ్డ వాహనాలు వేలం

విశాలాంధ్ర - పుంగనూరు: ఎస్సీబీ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన పదారు వాహనాలను 21వ తేదీన అనగా బుధవారం రోజున రెండు గంటలకు స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించబన్నని సబ్ ఇన్స్పెక్టర్ బి సీతారామిరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియ జేశారు వేలంలో పాల్గొనదలచిన వారు నిర్దేశించిన డిపాజిట్ చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకో వాలని కోరారు పూర్తి వివరాలు కొరకు ఎస్సిబి స్టేషన్ నందు సంప్రదించవలెనని తెలియజేశారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- యోగాతో సం పూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని వైద్యాధి. కారిణి కుమ్ముదావల్లి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూ రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళ వారం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్య అధికారిణి మాట్లాడ ఎతూ యోగ చేయడం వలన ఆరోగ్యానికి కలిగే ప్రయో జనాలపై సమగ్రంగా వివరించారు. అనం తరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలోవైద్యసిబ్బంది,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళంలో అమరనాథరెడ్డి పాత్ర భేష్

మాజీ మంత్రిని కొనియాడి ఘనంగా సన్మానించిన నేతలు

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మ కంగా రాయలసీమ ప్రాంతంలో జరిగిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పాత్ర భేష్ అని పలమనేరు టిడిపి నాయకులు కొనియాడారు. రాయలసీమ ప్రాంతంలో యువగళం దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా పలమనేరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి అమరనాథ రెడ్డిని మంగళవారం ఆ పార్టీ నాయకులు ఘన ంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మాలలు వేసి దుస్సాలువలు కప్పి ఆయన సేవలను కొనియాడారు.జనవరి 27 నుంచి నిర్విరామంగా 130 రోజుల పాటు సాగిన ఈ యాత్రలో లోకేష్ బాబు వెంట నడుస్తూ అన్ని జిల్లాలలో కార్యక్రమం విజయవంతం కావడానికి ఆయన కృషి చేసారన్నారు. ఓ వైపు ప్రతి నియోజకవర్గంలో పార్టీ నేతలను సమన్వయపరుస్తూ మరోవైపు కార్యక్రమ ఏర్పాట్లనుపర్యవేక్షిస్తూ చరిత్రలో నిలిచిపోయేలా యువగళన్ని విజయవంతం చేయించారని కొనియాడారు. నారా లోకేష్ బాబు సైతం రాయలసీమ ప్రాంతం పూర్తి అయిన సంద ర్భంగా అమరనాథ రెడ్డిని ఆలింగనం చేసుకొని భావోద్వేగానికి గురికావ డమే ఇందుకునిదర్శనమ న్నారు.తమకు అప్పగించిన పనిని నిబద్ధతతో అంకితభావంతో పనిచేయ దంలో నేటి యువతకు అమరనాథ రెడ్డి ఆదర్శం అన్నారు.అలాంటి నేత నాయకత్వంలో తామంతా పనిచేస్తుం డడం తమ అదృష్టమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడ్,చాంద్ భాష, ఖాజా పీర్, నాగరాజు,మాబాషా,శ్రీనివాసులు, మండల నాయకులు జగదీష్ నాయుడు, సెల్వరాజ్, రామూర్తి నాయుడు, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి నిరంతర కృషి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: విద్యాభివృ ద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంఈఓ- 2 పోకల తాతయ్య అన్నారు. పులిచెర్ల ఎమ్ ఆర్ సి కార్యాలయంలో మంగళవారం ఎంఈఓ - 2 గా పోకల తాతయ్య బాధ్యతలు చేపట్టారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఎం ఆర్ సి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠ శాలల అభివృద్ధికి చేపట్టిన నాడు -నేడు పనులను సకా లంలో పూర్తయ్యే విధంగా ముందుం టామని ,పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన, మధ్యాహ్న భోజనం సమర్థవంతంగా అమలయేందుకు అందరి సహ కారంతో కృషి చేస్తా మన్నారు. ఎంఈఓ-2 గా బాధ్యతలు చేపట్టిన పోకల తాతయ్యను మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎమ్ఆర్‌సి సిబ్బంది ఉపాధ్యాయలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంఈఓ-1 సిద్ధరామయ్య ,ఉపాధ్యాయసంఘ నాయకులు భాను ప్రకాష్ ,పాల్గున మునిరాజు, తులసి రామ్ పీళ్లి, సూర్యనారాయణ, సీఆర్పీలు వేణుగోపాల్, మునీర్ అహ్మద్, మునీశ్వర, అష్రు ఫ్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్, సి ఓ ఇంతియాజ్ ఐ ఈ ఆర్ టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు ఆర్.రామక్క భర్త పి.వి.కోదండప్ప ఇరిసిగానిపల్లి, గుడుపల్లి మండలం, చిత్తూరు జిల్లా వారి సూచనలు మేరకు తెలియజేయడమేమనగా నా కక్షిదారుల యొక్క దస్తావేజు నెంబర్లు 2292/2008 తేది: 05.09.2008 దారపోయినదని సదరు పత్రం విషయమై సంబంధిత గుడుపల్లి పోలీసుస్టేషన్ నందు తేది:21.04.2023 న ఫిర్యాదు చేయగా వారు తేది: 21.05.2023న నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ కూడా జారీ చేసియున్నారు. సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామాకు 7 రోజులలోపు తెలియజేయగలరు.

SCHEDULE: Chittoor District, Kuppam Sub-District, Gudupalli Mandal & village Panchayath area, No.108, Irisiganipalli Revenue Village Accounts sy.No.28/1, bounded on East: Site of P.V.Kodandappa, West: CC Road, North: House of Rangappa, South CC Road, measuring East to West: 25ft, North to south:30ft admeasuring 83.33 sq yds of site.

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779

తుది దశకు శ్రీనివాససేతు నిర్మాణం పనులు

- తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష

విశాలాంధ్ర – తిరుపతి : శ్రీనివాస సేతు నిర్మాణం పనులను మంగళవారం ఉదయం అధికారులతో కలిసి పరిశీలించిన తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తిరుమలకు వచ్చే భక్తుల, తిరుపతి నగరవాసుల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడం కోసం శ్రీనివాస సేతు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను, ఆప్కాన్స్ ప్రతినిధులను మేయర్ శిరీష ఆదేశించారు. మేయర్ డాక్టర్ శిరీష మీడియా తో మాట్లాడుతూ శ్రీనివాస సేతు నిర్మాణం పనులు తుది దశకు చేరుకుంది అని తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి స్మార్ట్ సిటీ సంయుక్తంగా నిర్మిస్తున్న శ్రీనివాస సేతు నిర్మాణం పనులు మూడు, నాలుగు వారాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెలిపారు. శ్రీనివాస సేతు మొదటి, రెండో, మూడు దశ పనులు పూర్తి చేయడం జరిగిందని, నాలుగో దశ పనులు కొంచెం ఆలస్యమైనదని తెలిపారు. నిర్మాణ పనులు ఆలస్యంపై కారణాలు తెలియజేశారు. రామానుజా సర్కిల్ నుండి రిలయన్స్ మార్ట్ వద్ద, రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనులు కొరకు రైల్వే చీఫ్ ఇంజనీరింగ్ అధికారులు అనుమతి కొరకు శ్రీనివాస సేతు ప్లాన్ సమర్పించడం జరిగిందని, రెండు,మూడు రోజుల్లో అనుమతి వస్తుందని, వచ్చిన వెంటనే పనులు పూర్తిచేసి జూలై మాసంలో ప్రజలకు అందుబాటులో తీసుకువస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థఇంజనీర్‌చంద్రశేఖర్,ఆప్కాన్స్‌ప్రతినిధిస్వామిపాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ స్టడీ టూర్

విశాలాంధ్ర – తిరుపతి : స్వచ్ఛ సర్వేక్షన్ స్టడీ టూర్ కోసం తిరుపతి నుండి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కోరిక మేరకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రతి సంవత్సరం మొదటి స్థానంలో వస్తున్న ఇండోర్ నగరంలో పర్యవేక్షించి అందులోన జరిగినవిధంగా తిరుపతిలో కూడా మొదటి స్థానంలో నిలపాలన్న దృఢసంకల్పతో మా యూనియన్ నాయకులు కామ్రేడ్ తులసేంద్ర అధ్యక్షతన ఇండోర్ నగర పర్యటనకు ఈ రోజు 20-6-23 న తిరుపతి నుండి శానిటరి సెక్రెట్రీలు, ఇన్స్పెక్టర్లు, మెస్త్రీలు,కార్మికులులీడర్లు,పారిశుధ్య కార్మికులు మొత్తం 80 మంది వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని రకాల అక్కడ పరిస్థితులను తెలుసుకొని మా తిరుపతిని అగ్రభాగాన నిలపాలని కోరుకుంటు.

ముక్కంటిల భక్తులకు రూ.96లక్షలతో 'జలప్రసాదం'

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు తాగునీటిని అందించాలనే ఆశయంతో దివిస్ లేబరోటరీ వారు రూ.96లక్షలతో 'జలప్రసాదం' ఏర్పాటు చేశారు. ఈ జలప్రసాదం కేంద్రాలను మంగళవారం దివిస్ లేబరోటరీ మేనేజింగ్ డైరెక్టరు దివి మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కంటి భక్తులకు తాగునీటిని అందించాలనే ఆశ యంలో ఈ జలప్రసాదం కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. భక్తులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. కాగా ఈ జలప్రసాదం కార్యక్రమంలో సినీ నటుడు జేడీ చక్రవర్తి కూడా పాల్గొన్నారు. ఇక ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు అం జూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు, దివీస్ లేబరోటరీస్ ఆర్గనైజర్ శ్రీనివాసులు, గోపి పాల్గొన్నారు.

గృహాలు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకుంటాం

విశాలాంధ్ర -కోట: రోడ్డు విస్తరణలో భాగంగా గృహాలు కోల్పోతున్న నిర్వాసితులకు నివేశనా స్థలాల మంజూరు చేస్తామని తాహసిల్దార్ పద్మావతి పేర్కొన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ రోడ్డువిస్తరణలో భాగంగా ఆర్ఆర్‌టి థియేటర్ సెంటర్ రోడ్డు పక్కన నివాసం ఉన్న పది కుటుంబాలకు చెందిన గృహాలు తొలగిస్తున్నారు. దీంతో వారికి పట్టణ పరిధిలోనే లేఅవుట్ వేసి స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆక్రమణ దారులు అధికారులకు సహకరించి పట్టనాభివృద్ధికి తోడ్పాటు అం దించాలని ఆమె కోరారు.

వాయులింగేశ్వరుని సేవలో

సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరుని మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్దా బోస్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకు న్నారు. ఆలయ కార్య నిర్వహణాధికారి కేవీ సాగర్‌బాబు వీరికి దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జస్టిస్ అనిరుద్ధా బోస్ మొదట రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి,,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజల ఆరోగ్యమే నా లక్ష్యం

ఉచిత వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి : చెవిరెడ్డి

విశాలాంధ్ర – చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండడమే తమ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,తుడచైర్మెన్,డా. చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలోని అరిగిలవారిపల్లి ప్రాథమిక పాఠశాల,పనపాకంహైస్కూల్, రవణప్పగారిపల్లిలలో, స్థానిక శాసనస భ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం ఎంఎల్ఏ పనపాకంలో మెడికల్ క్యాంపులను సందర్శించారు. అనంతరం మెడికల్ క్యాంపు లో శాసన సభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బి.పి. పరీక్ష, చేయించు కు న్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలను, వైద్యసిబ్బందిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నియోజకవర్గంలోని ప్రజలందరి ఆరోగ్యమే తమ ముఖ్య ఉద్దేశమని అందుకోసం నియోజ కవర్గ వ్యాప్తంగా మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజ లందరూ ఈ మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని చెవిరెడ్డి కోరారు. పనపాకం హైస్కూల్‌లోని విద్యార్థిని, విద్యార్థుల కు వైద్య పరీక్షలు చేయించాలని ప్రధానో పాధ్యా యులు కోరారు. హైస్కూల్ లోని విద్యార్థులు అందరూ వైద్య పరీక్షలు చేయించు కొన్నారు. ప్రతికుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నారు. అందుకే రూ2,950 విలువచేసేవైద్య పరీక్షలను ఉచితంగా చేపడు తున్నామని ఆయన అన్నారు. సుమారు 25 రకాల వైద్య పరీక్షలను చేయించడంతో పాటు వారి ఆరోగ్య వివ రాలను గోప్యం గా సంబం ధిత వ్యక్తికి సీల్డ్ కవర్లలో అందజేయ నున్నట్లు వెల్లడించారు. ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఉంటే వారికి వైద్య సేవలను తామే తీసుకెళ్లి ఆసుపత్రుల్లో చేర్పించి వైద్యం అంది స్తామ న్నారు. గ్రామా లలోని ప్రతి ఒక్కరూ వైద్య శిబిరానికి వచ్చి వైద్య సదు పాయాలను పొందాలని ఆయన అన్నారు. ఈసీజీ, రక్త పరీక్షలను, ప్రతి ఒక్క వ్యక్తి చేయించు కోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి,ప్రోటోకాల్ ఆర్డీవోభాస్కర్ నాయు డు, ఎంపీడీవో రమేష్ బాబు,ఎమ్మార్వో శిరీష,డి ఎల్‌పి ఓ రూప రాణి, ఈవోపీ ఆర్డి శశిరేఖ, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పార్టీనాయకులు అగరాల దేవారెడ్డి,జూపార్కు డైరెక్టర్ మణి యాదవ్, పానేటి చెంగ్రాయులు, సిహెచ్ రెడ్డెప్ప,వరలక్ష్మి, కసాగోపాల్, నాగభూషణం, డి చెంగ్రాయులు, పంచాయతీ కార్యదర్శి శిరీష,ఎఎన్ఎం గౌరి, నాగసు ధారారి.మాదవి,చేతుమాదవి,రఘు,పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో పలు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు పేర్కొన్నారు. కళాశాలలో బిఏ, బీకాం,బిఎస్సి తదితర కోర్సుల్లో ప్రవేశానికి జూలై 19 నుంచి 24వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పూర్త యిన విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసు కోవాలని ఆయన కోరారు. జూన్ 26 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్ నమోదు అవుతుందన్నారు. జూలై మూడవ తేదీన ఇందుకు సంబంధించిన సీట్లు కేటాయించడం జరుగుతుంది అన్నారు. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థులందరికీ జగనన్న విద్యా దీవెన, జగనన్న విద్య వసతి వర్తిస్తుందన్నారు. జూలై 4వ తేదీ నుంచి డిగ్రీ మొదటి సంవ త్సరం తరగతులు ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించడానికి సహకరించండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రభుత్వ కళాశాలల్లో ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్న అధ్యాపకులను క్రమబద్ధీకరించడానికి సహకరించాలని అధ్యాపకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం శ్రీకాళహస్తిలోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ తాము గత కొన్నేళ్లుగా ఒప్పంద ప్రాతిపదికన ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులుగా పని చేస్తున్నామన్నారు. అయినా తమను క్రమబద్ధీకరించలేదన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కోరారు. ఇందుకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సానుకూలంగా స్పందిం చారు. ఈ కార్యక్రమంలో సుధీర్, గీత, ఫక్రుద్దీన్ బాబా, ముని దమ యంతి, అనిత కుమారి, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి ద్విచక్రవాహనం విరాళం

విశాలాంధ్ర – తిరుమల :తిరుమలశ్రీవారికి మంగళవారం ఉదయం హీరో మోటో కార్ప్ సంస్థనూతన మోడల్ ప్యాషన్ ప్లస్‌ద్విచక్రవా హనాన్నివిరాళంగా అందించింది. ఈవాహనం ధర రూ.92,921/- అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముందుగా ఆలయం వద్ద ఈవాహనానికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హీరో సంస్థ సౌత్ జోన్ మేనేజర్లు రామురావు, లక్ష్మీ షా కలిస వాహనం పత్రాలను ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ శ్రీహరి, పోటు పేష్కార్ శ్రీనివాసులు, డిస్ట్రిబ్యూటర్ పృథ్వీ, తిరుమల డిఐ జానకిరామిరెడ్డి పాల్గొన్నారు.

ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన మస్తానయ్య

విశాలాంధ్ర-కోట: మండల విద్యాశాఖ అధికారిగా దార మస్తానయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బదిలీలు చేపట్టిన నేపథ్యంలో పలువురు ఎంఈఓలు బదిలీలు అయ్యారు. ఈ క్రమంలో కోట ఎంఈఓ గా పనిచేసిన సునీల్ కుమార్ ఇందుకూరుపేట ఎంఈఓ గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో దొరవారిసత్రం ఎంఈఓ గా పనిచేస్తున్న ధారా మస్తానయ్య బదిలీపై కోటకు వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉత్తమ విద్య అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసు కుంటూ విద్యార్థులకు ఉత్తమ ప్రమాణాలతో విద్య అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చు

- ఎస్వీ ఆయుర్వేద కళాశాల అధ్యాపకులు

విశాలాంధ్ర – తిరుపతి : ఎస్వీ ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మంగళవారం ఎస్వీ డబ్ల్యు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యోగా శిక్షణ , అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు నిత్యం యోగా అభ్యాసం చేయవలసిన అవసరాన్ని అధ్యాపకులు వివరించారు. ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఏకాగ్రత, జ్ఞాన సముపార్జన, యువతలో మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. త్రికరణ శుద్ధిగా చేసే ప్రతి పని యోగా యేనని, యువత వర్తమానంలో ఉంటూ భవిష్యత్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం, యోగ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎస్వీడబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి మహదేవమ్మ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవాస్తవాలతో బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి

- ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి : సూళ్లూరుపేట పట్టణంలో 17వ తారీఖున చోటు చేసుకున్న ఇద్దరు యువకుల వర్గాల మధ్య ఘర్షణను వాస్తవాలను వక్రీకరించి అవాస్తవాలతో తమ పార్టీపై బురద జల్లే రాజకీయాలు చేస్తున్న తెదేపా నాయకుల చిల్లర రాజకీయాలు మానుకోవాలంటూ ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరి యువకుల వర్గాల మధ్య జరిగిన ఘర్షణను అవాస్తవాలను చూపుతూ తమ కార్యకర్త తమ పార్టీ కార్యకర్తలు నాయకులు పై రుద్దే ప్రయత్నం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇది మంచి పద్ధతి కాదంటూ ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జరిగిన సంఘటన కు సంబంధించి వాస్తవాలు సిసి ఫుటేజ్ లో నమోదు కావడం వాటిని క్షుణంగా పోలీస్ అధికారులు పరిశీలించి నిందితులను పట్టుకునే ప్రయత్నం చేస్తారని ఘటనకు కారకులైన సంఘటనలు సిసి ఫుటేజ్ లో నమోదు అయినట్లు వాటిని పరిశీలించి అసలైన నిందితులు ఎవరో తెలుస్తుందని ఆయన అన్నారు. ఎక్కడ ఏం జరిగినా అన్నిటికీ తమ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యను తప్పుపడుతూ ప్రెస్ మీట్ లివ్వడం ధర్నాలు చేయడం సరైన పద్ధతి కాదని అహర్నిశలు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుప డుతున్న కిలివేటి సంజీవయ్య చరిష్మాను చూసి తట్టుకోలేక ఆయనపై లేనిపోని ఆరోపణలు అవాస్తవాలను చూపడం ఏమిటని యువకుల మధ్య జరిగిన ఘటనపై వాస్తవాలను విలేకరులకు వివరించే ప్రయత్నం చేశారు. మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్ మాట్లాడుతూ ఒక సామాజిక వర్గానికి చెందిన యువ కులు వారి సొంత విషయాలపై జరిగిన ఘర్షణలను పార్టీలకు రుద్దడం ఏమిటని సామ్యుడు ప్రజా నేత అయిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నువ్వు తప్పు పడుతూ సమావేశాలు ర్యాలీలు నిర్వ హించడం ఏమిటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ గుప్త అల్లూరు రమేష్ రెడ్డి, మీజూరు రామకృష్ణారెడ్డి, తుపాకుల ప్రసాద్, ముంగర శేషారెడ్డి, రాజశేఖర్, చిలక యుగంధర్, తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా



పాటిమిట్ట గిరిజనులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర – చిట్టమూరు : మండలం యాకసిరి పాటిమిట్ట గిరిజన రైతులకు న్యాయం చేయలని మండల తహసీ ల్దార్ విజయలక్ష్మికి అర్జీ సమర్పించారు ఆ గ్రామ పేదరైతులు. సర్వే నెంబర్ 425 లోని ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన గిరిజన, దళితులు వెనుకబడిన తరగ తులకు చెందిన నిరుపేదలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతమంది కి ప్రభుత్వం పట్టాలును సైతం ఇచ్చిఉంది. అయితే ఏడాదికి ఒక్క ఒక్కపంట మాత్రమే పండుతుంది. అదికూడా యల్ది పైరు మాత్రమే. అయితే ఈ భూములలో కొంత మేర మెట్టభూమి ఉండడంతో. తెలుగుగంగా సాగునీరు అందుబాటులో ఉన్నా సాగు నీరు పారడం లేదు. ఇంజన్లను పెట్టి సాగునీరు తోలుకుంటున్నారు. ఎలదిపైరులో ఆదాయలు రాక ఇబ్బంది పడుతుంటే. మూలిగే నక్కపై తాటకాయ పడ్డట్లు ఇంజన్ డీజిల్ కుకూడా ఇబ్బంది పడుతూ... పంటలు ఎండిపోతున్నాయి. మెట భూమిలో ఒక్క అడుగు మేర మట్టి తొలగించుకుంటే సాగునీరు అందుబాటులోకి వస్తుందని రైతులు తహసీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. రైతులు మట్టి తొలగించుకునేందుకు అనుమతులు మంజూరు చేసి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ అభినందనీయం: ఎంపిపి

విశాలాంధ్ర – చంద్రగిరి: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు పదిలో ప్రతిభ చూపటం అభినందనీయమని ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డిఅన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘ (స్వమాక్) సభ్యుల పిల్లలుకు ఆ సంఘం ప్రోత్సాహకాలు అందించింది. 500 పైగా మార్కులు సాధించిన10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి మొదటి బహుమతిగా మూడు వేల రూపాయలు చొప్పున 30000రూపాయిలు, 400 మార్కులు పైగా సాధించిన 26 మంది విద్యార్థులకు ద్వితీయ బహుమతిగా ఒక్కొక్కరికి 2000 చొప్పున 52000 రూపాయలు, 399 మార్కులు వరకు సాధించిన నలుగురు విద్యార్థులకు తృతీయ బహుమతిగా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున 4000 రూపాయలు, 40 మంది విద్యార్థులైన ఆ సంఘ సభ్యుల పిల్లలు కు మొత్తం 86000లను సీఈవో సంగీతం విశ్వనాథం ఆధ్వర్యంలో మంగళవారం బహుమతులు ప్రధానం చేసి విద్యను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు హేమేంద్ర కుమార్ రెడ్డి, చంద్రగిరి మండల విద్యాశాఖాధికారి లలితకుమారి హాజరైనారు. ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఇదే ఉత్సాహాన్ని రాబోవు పరీక్షల్లో చూపి ఇంటర్మీడియట్, డిగ్రీ తరగతుల్లో అత్యున్నత మార్కులు సాధించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. ప్రతిభకు పేదరికం అడ్డురాదని అత్యున్నత మార్కులతో ప్రతిభ సాధించిన విద్యార్థులను ఆదుకునేందుకు సమాజం, ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలు ఎల్లవేళలా ముందుంటాయని తెలిపారు. అన్ని రంగాలలో సేవా దృక్పథంతో దూసుకు వెళుతున్న స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘాన్ని ముఖ్య అతిథులు కొనియాడారు. స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం (సోమాక్స్) ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను దుస్సాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు స్వమాక్స్ సిబ్బంది,క్షేత్రాధికారులుసుబ్రమణ్యం,రామనాథరెడ్డి,కిషోర్,విజయ్,రామ్మూర్తి,పాల్గొన్నారు.

సత్యవేదు నూతన తహసిల్దార్‌గా షేక్‌జరీనా

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు నూతన తహసిల్దారిగా షేక్ జరీనా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి తహసిల్దారిగా పనిచేసిన షేక్ జరీనా ప్రస్తుతం జిల్లా కలెక్టర్లో డిప్యూ టేషన్పై పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దారు శ్రీదేవి కేవిబి పురం బదిలీ అయ్యారు. తహసిల్దార్గా నూతన బాధితులు స్వీక రించిన షేక్ జరీనా మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే వినతులను సత్వర పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు .అలాగే స్పందన ద్వారా వచ్చే ఫిర్యాదులు కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల జారీలో పారదర్శకంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రెవెన్యూలో పరిష్కారం కాకుండా ఉన్న పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వభూముల ఆక్రమణ,భూకబ్జాలను ఉపేక్షించే ప్రసక్తేలేదని ఆమె తేల్చి చెప్పారు .ప్రజా సమస్యల పరిష్కారంలో సంబంధిత విఆర్వోలు నిర్లక్ష్య వహిస్తే చర్యలు తప్పవు అన్నారు.

ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులును వేగవంతం చేయాలి

- ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ జై భీమ్ ఆర్మీ టీం సభ్యులు వినతి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : నత్త నడక సాగుతున్న ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులును వేగవంతం చేయాలని కోరుతూ ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ జై భీమ్ ఆర్మీ టీం సభ్యులు కలిసి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా జై భీమ్ ఆర్మీవ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఎరియా ఆసుపత్రి నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయన్నారు. ఈ మేరకు మంగళవారం జై భీమ్ ఆర్మీ టీం సభ్యులు శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ ను సందర్శించడం జరిగిందని, అందులో భాగంగా నూతనంగా ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయలక్ష్మిని కలిసి హాస్పిటల్ లో వసతుల కల్పన పై చర్చించినట్లు చెప్పారు. ఆపరేషన్ థియేటర్ లేనందువలన పేషెంట్లు పడే ఇబ్బందులను, కష్టనష్టాలను సూపర్డెంట్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, అందుకు సూపరెండెంట్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో ఆపరేషన్ థియేటర్ ను పేషెంట్లకు అందుబాటులోకి తీసుకు వస్తామని, మెరుగైన వైద్యం పేషెంట్లకు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తమ ఏరియా హాస్పిటల్ లో ఉన్న సమస్యలు ఆర్వో వాటర్ ప్లాంట్, డయాలసిస్ సెంటర్ దగ్గర డంప్ అవుతున్న మురికి నీరు గురించి, పేషెంట్లు అటెండర్ ల కోసం హాస్పిటల్ వెలుపల ప్రాంతంలో నిర్మించిన మరుగుదొడ్లను వినియోగం లోకి తీసుకు రావాలని కోరడం జరిగిందన్నారు. అందుకు ఆమె సాధ్యమైనంత తొందరగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మధ్యాహ్నం పూట అందించే భోజనాలు కూడా ప్రతిరోజు చెక్ చేయాల్సిన బాధ్యత సిబ్బంది మీద ఉందని అన్నారు. ఒకేసారి రెండు మూడు మృతదేహాలు వచ్చినప్పుడు వాటిని ఉంచడానికి ఫ్రీజర్ సదుపాయాలు కూడా మెరుగుపరచాలని కోరారు. ఈ సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని సూపరింటెండెంట్ హామీ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ పట్టణ అధ్యక్షులు కన్నలి రమేష్, కుంపటి చలపతి, సాధు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.